Truth of News
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

## రాయలసీమ జిల్లాలు

బుధవారం | 19 జూన్ 2024 | పేజీలు 8

# పోలవరం ప్రశ్నార్థకం కావడం దురదృష్టకరం

**-ఏపీసీసీ మీడియా ఛైర్మెన్ డాక్టర్ ఎన్ తులసి రెడ్డి.**



**వేంపల్లి, సూర్య వాస్తవం:**మోడీ ప్రభుత్వ నిర్లక్ష్యం,చంద్ర బాబు,జగన్ ప్రభుత్వాల అసమర్థత ఇందుకు కారణం పోలవరం బహుళార్థసాధక జాతీయ ప్రాజెక్టు. పోలవరం కాంగ్రెస్ పార్టీ మానస పుత్రిక. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వుంటే ఎప్పుడో పూర్తి అయి వుండేదని డాక్టర్ ఎన్ తులసి రడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా పత్రిక సమాచారాన్ని తెలియజేస్తూ ఆలస్యం అమృతం విషం అన్నట్లు ఆలస్యం అయ్యేకొద్ది కొత్త సమస్యలు వచ్చాయి. కేంద్రం నిధులు ఇవ్వని కారణంగా నిర్వాసితుల సమస్యలు పరిష్కారం కాలేదు.ఈ కారణంగా అప్పర్ కాపర్ డ్యాం సకాలం లో పూర్తి కాలేదు. ఈ కారణంగా 2020 లో వచ్చిన వరదలకు డయాఫ్రమ్ వాల్ దెబ్బతింది.ప్రధాన డ్యాం కట్టాల్సిన స్థలంలో పెద్ద గొయ్యిలు ఏర్పడ్డాయి.గైడ్ బండ్ కృంగి పోయింది. ఇప్పటికైనా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు సాంకేతిక,ఆర్థిక ఇబ్బందులను పరిష్కరించి వీలయినంత త్వరగా పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ కోరుతోందని తులసి రెడ్డి తెలిపారు.

# నందలూరు మండల సమావేశం రసాభాస

**-సమాచారం లేకుండా సమావేశం ఏర్పాటు చేసిన ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి.**

**- ఒంటెద్దు పోకడలతో నిర్వహిస్తున్న సమావేశాన్ని అడ్డుకున్న తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి మేడ విజయ్ శేఖర్ రెడ్డి**



**నందలూరు, సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లా నందులూరు మండల ప్రజా పరిషత్ భవనంలో రసాభాస చోటుచేసుకుంది. ఎవరికి ఎటువంటి సమాచారం లేకుండా అధికారులను ఒత్తిడికి గురిచేసి ఎంపీపీ మెడ విజయ్ భాస్కర్ రెడ్డి మండల సమావేశం ఎలా ఏర్పాటు చేస్తారని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి మేడ విజయ శేఖర్ రెడ్డి అడ్డుకున్నారు. ఈ సందర్భంగా మేడా విజయ్ భాస్కర్ రెడ్డి మేడా విజయ్ శేఖర్ రెడ్డి ల మధ్య తీవ్రవాగ్వాదం

మిగతా 2లో

# సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన పెంచుకోవాలి

**-ఉపాధి హామీ పనులలో వంద శాతం లక్ష్యాలు సాధించాలి**

**-జిల్లా కలెక్టర్ యం. అభిషిక్త్ కిషోర్**



**అన్నమయ్య సూర్య వాస్తవం:** ప్రభుత్వ శాఖలలో ప్రజలకు అందించే రోజువారి సేవలను విస్తృతం చేయడంపై దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ యం. అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రాయచోటి మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మునిసిపల్ కమిషనర్లతో.. గ్రామ వార్డు సచివాలయ సేవలు, ఈ-సర్వీసెస్ పెండింగ్ పేమెంట్స్, ఎన్ఆర్ఈజీఎస్, త్రాగునీరు మరియు జల్ జీవన్ మిషన్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ, రెవెన్యూ సర్వీసులు, భూ సేకరణ, సివిల్ సప్లై తదితర అంశాలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో ఎలాంటి పెద్ద సంఘటనలు జరగకుండా అందరూ కష్టపడి పని చేసి సాధారణ ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేశారు. ఇందుకు అందరిని అభినందిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలకు సంబంధించి ఆయా నియోజకవర్గాలలో ఇంకా ఎక్కడైనా టిఏడిఏ మరియు ఎన్నికలలో చేసిన పనులకు సంబంధించిన చెల్లింపులు పెండింగ్లో ఉంటే వాటన్నిటి బిల్లులు వెంటనే చెల్లించాలని సూచించారు. ఇందుకు అవసరమైన నిధులను ఇప్పటికే మంజూరు చేసి ఉన్నామని పేర్కొన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి గారు ఐదు ఫైల్స్ పై ప్రాధాన్యతగా సంతకాలు చేశారని, అలాగే సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించారని

మిగతా 2లో

# విద్యా వ్యవస్థను గాడిలో పెట్టండి

**-విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడి లేఖ**

**కడప బ్యూరో సూర్య వాస్తవం : విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న నారా లోకేష్ కు ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాసిన లేఖ సంచలనంగా మారింది. ఆ ఉపాధ్యాయుడు రాసిన లేఖలోని సారాంశం ఏమిటో చూద్దాం...**

గత ఐదు సంవత్సరాల కాలంలో అమలైన పిచ్చి, పిచ్చి విద్యా విధానం నచ్చక నేను పనిచేసే పాఠశాలలో చదివే నా అమ్మాయిని వేరే చోట చేర్పడం జరిగింది. ప్రస్తుత విద్యా వ్యవస్థను తిరిగి సక్రమ పద్ధతిలో గాడిలో పెడతారని ఆశిస్తూ తిరిగి మా అమ్మాయిని నేను చదువు చెప్పే పాఠశాలలో జాయిన్ చేసుకుంటున్నాను. మొదట మీరు అసలు విద్యా విధానం ప్రస్తుతం ఎలా ఉందో దాని పరిస్థితి గురించి ఐఏఎస్ అధికారుల ద్వారా తెలుసుకోవడానికి ప్రయత్నించకండి. వాళ్లు అసలు క్షేత్రస్థాయిలో ఉన్న లోపాలను కానీ ఇబ్బందులను కానీ వాస్తవాలను కానీ మీ వరకు రానియ్యరు. మొదటి ఉపాధ్యాయ సంఘాలతో ఒక సమావేశం నిర్వహించి క్షేత్రస్థాయి వాస్తవాలను తెలుసుకోండి. దాన్నిబట్టి మీరు భవిష్యత్తులో తీసుకునే నిర్ణయాలు ఫలప్రదం అవ్వడానికి అవకాశం ఉంటుంది. గత ప్రభుత్వం చేసిన తప్పు అదే. గత ప్రభుత్వాలు డైరెక్టుగా ఉపాధ్యాయ సంఘాలతో మాట్లాడి తగిన చర్యలు తీసుకున్నవి కానీ గడచిన ఐదు సంవత్సరాల కాలంలో మాజీ ముఖ్యమంత్రి ఒక్కసారి కూడా ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం కాలేదు. మీరు అధికారంలోకి రాకముందు 117 జీవోను రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. మొదట ఆ జీవో 117ను రద్దుచేసి ప్రభుత్వ బడులను బతికించండి. ఆంధ్రప్రదేశ్ లో దారుణమైన విషయం ఏమిటంటే కాళ్లు చేతులు ఉండి వెళ్లి తెచ్చుకోగల సామర్థ్యం ఉన్న పెద్దవారికి రేషన్ సరుకులు ఇంటికే తెచ్చి ఇస్తారు. చిన్న పిల్లలు మాత్రం మూడు కిలోమీటర్ల దూరం నడిచి చదువుకోవాలని మూడు, నాలుగు, ఐదు తరగతులను దగ్గరలోని హైస్కూల్ లోకి మెర్జింగ్ చేసేశారు. కాబట్టి మీరు దయతలచి జీవో నెంబర్ 117 రద్దు చేయవలసిందిగా కోరుచున్నాము. గత ప్రభుత్వం గొప్పగా ప్రచారం చేసిన ప్రతి విషయం కూడా అంతా డొల్ల అని గత వారం రోజుల నుంచి బయటపడుతూ ఉన్నాయి. విద్యా విధానం కూడా ఆంధ్రప్రదేశ్ లో అంతే. ఒక ఊరిలో మూడు పాఠశాలలో ఉంటే ఒక పాఠశాలను రంగులు వేసి మౌలిక వసతులను కల్పించి మొత్తం రాష్ట్రంలో అన్ని బడులను అభివృద్ధి చేసినట్టుగా ప్రచారం చేశారు. అన్నిటికంటే అత్యంత దారుణమైన విషయం వైయస్సార్ మరియు చంద్రబాబు నాయుడు హయాంలో మొదలుపెట్టిన ఇంగ్లీష్ మీడియం ను ఇప్పుడు మాత్రమే అభివృద్ధి చేసినట్టుగా ఇప్పుడు మాత్రమే ప్రవేశపెట్టినట్టుగా ప్రచారం చేసుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో కూడా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, షూస్ అన్నీ ఉచితంగానే ఇచ్చేవారు. వాటికి ఒక బ్యాగ్ బెల్టు అదనంగా జోడించి వీళ్ళు మాత్రమే ఇప్పుడు ఇవ్వడం మొదలుపెట్టారు. అన్నట్టుగా ప్రచారం చేశారు. ఇక బెండపూడి విద్యార్థుల కథ వేరు... గత ప్రభుత్వం అభివృద్ధి చేసిన మరియు అక్కడి టీచర్ వ్యక్తిగతంగా కృషిచేసిన దాన్ని కూడా తమ ప్రభుత్వ గొప్పతనంగా తమ ఖాతాలో వేసుకున్నారు.. అన్నప్రాసన రోజునే ఆవకాయ అన్నట్టుగా రెండు సంవత్సరాల కాలంలో మూడు, నాలుగు రకాల సిలబస్ లతో ప్రయోగాలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులపై చేశారు. ప్రతి ప్రయోగం విఫలమయ్యింది. చివరకు విద్యార్థులు

మిగతా 2లో

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
బుధవారం
19 జూన్ 2024

## ముద్దాయికి రిమాండ్ బంగారు స్వాధీనం



**అన్నమయ్య సూర్య వాస్తవం:** రాయచోటి పట్టణంలో ఈనెల 9,10 తారీకులలో ఒంటరిగా రోడ్డుపై వెలుతున్న మహిళల మెడలో దొంగతనం జరిగిన విషయం అందరికీ తెలిసినదే. ఈ విషయమై సీఐ సుధాకర్ రెడ్డి ఆదేశాలతో ఎస్సై భక్తవత్సలం మరియు సిబ్బంది కొత్తపల్లి ఏరియాలో నివాసం ఉండే షేక్ మహమ్మద్ మోసిన్ (25సం) %వా/రా% కరీం సాబ్ అను వ్యక్తిని అరెస్టు చేసి గౌరవ రాయచోటి కోర్టు యందలి హాజరు పరుచగా గౌరవ కోర్టు వారు ముద్దాయికి 14 రోజుల రిమాండ్ ను విధించడం జరిగినదని తెలుపడమైనది. అలాగే ముద్దాయి వద్ద 26 గ్రా" గొలుసు, 40 గ్రాములు కలిగిన 2 గొలుసులను స్వాధీన పరుచుకున్నామని, వీటి విలువ సుమారు 4 లక్షల రూపాయలు ఉంటుందని,అలాగే దొంగతనానికి ఉపయోగించిన సుజుకి ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేశామని తెలుపడమైనది ఈ ఆపరేషన్ ప్రక్రియలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నృసింహ... నమో నమ:

### -స్వాతి నక్షత్రం సందర్భంగా నరసింహ స్వామికి విశేష పూజలు



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** శ్రీ మహావిష్ణువుల వారి అవతారాలలో ఒకటైన శ్రీ నరసింహ స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా మంగళవారం ప్రొద్దుటూరు పట్టణ, మండల పరిధిలోని ఆలయాలలో విశేష పూజలు నిర్వహించారు. స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని పట్టణంలోని వైఎంఆర్ కాలనీలోని శ్రీ అవధూత దత్త పీఠం వారి ఆధ్వర్యంలోని శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం లోని ఉపాలయంలో వున్న శ్రీ సుదర్శన యోగ నరసింహస్వామి వారికి, సినీ హబ్ సమీపంలో ఉన్న లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయంలో, మండల పరిధిలోని నరసింహాపురం గ్రామంలో వున్న పురాతన, మహిమాన్విత నరసింహ స్వామి వారి ఆలయంలో స్వామివారికి విశేషంగా గోక్షీర, పంచామృత అభిషేకాలు, ప్రత్యేక అలంకరణ, పూజలు, అర్చన, హారతులు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## విద్యుత్ తీగలు తగిలి వ్యక్తి మృతి



**రైల్వే కోడూరు (సూర్య వాస్తవం):** మండలంలోని బొజ్జవారి పల్లి గ్రామానికి చెందిన అరటి రైతు విద్యుత్ తీగలు తగిలి బుర్ర జనార్ధన్ అనే వ్యక్తి విద్యుత్ తీగలు తగులుకొని మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఇతనికి అరటి తోట మూడు ఎకరాలు ఉందని అయితే పొలానికి నీరు వేయాలని ఉద్దేశంతో తెల్లవారుజామున బోరు వద్దకు పోగానే , ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగలగానే అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి ఒక కుమార్తె కుమారుడు ఉన్నారు. కుటుంబ యజమాని మృతి చెందడంతో ఆ కుటుంబం కన్నీటి పర్యవంతమైంది. గ్రామంలోని గ్రామస్తులు శోకసముద్రంలో మునిగిపోయారు.

## మంచినీటి సమస్య రాకుండా చేసి చూపిస్తాం

**గుంతకల్లు ప్రతినిధి సూర్య న్యూస్:** గుంతకల్లు నియోజకవర్గం గుత్తి పట్టణంలో ఎన్నికల సమయంలో మంచినీటి సమస్య ఉందని ప్రజలు తెలియజేయడంతో ఎన్నికల సమయంలో స్పందించి గుమ్మనూరు జయరాం సోదరుడు నారాయణ కచ్చితంగా ఎన్నికల అయిన తర్వాత పట్టణంలో నీటి సమస్య రాకుండా చేస్తానని చెప్పాడు అందులో భాగంగానే మంగళవారం



పట్టణంలో ఉన్నటువంటి కొన్ని కాలనీలకు నీటి సమస్య రాకుండా ఉండ డానికి అడుగులు వేసి పైప్ లైన్ చేయించడానికి కారులను పంపించి పైప్లైన్ చేసిన చాలు అనంతరం నారాయణ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మీరు మాట ఇచ్చిన ప్రకారము పీకే ఓటేస్తామని గుంతకల్ నియోజకవర్గం లో వెంకట రామిరెడ్డిని ఓడించి మా అన్న గుమ్ములూరు జయరాం గెలిపించినందుకు ఈ ఒక్క కార్యకర్తలు అందరికీ న్యాయం చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పలు అధికారులు తెలుగు దేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నందలూరు మండల సమావేశం రసాభాస



**(మొదటి పేజీ తరువాయి)**ఏర్పాటు చేస్తారంటూ ప్రశ్నించిన తెదేప నేత మెడ విజయ శేఖర్ రెడ్డి పై మండల ఎంపీపీ విజయభాస్కర్ రెడ్డి వైస్ ఎంపీపీ అనుదీప్ మరియు వైసీపీ నేతలు దాడికి ప్రయత్నించారు. ఇంకా రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉందని నందలూరు వైకాపా నాయకులు భావిస్తున్నారని, ఇక వారి ఆటలు చల్లవని, రాష్ట్రంలో ప్రజాస్వామ్య బద్ధమైన ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నారని, నందలూరులో ఇకపై నియంతలతో పాలన కొనసాగదని వారు వైకాపా నేతలకు హెచ్చరించారు. నందలూరు పోలీసుల రంగప్రవేశంతో గొడవ సద్దుమణిగింది.

## విద్యా వ్యవస్థను గాడిలో పెట్టండి

**(మొదటి పేజీ తరువాయి)**ఒక్కరొక్కరుగా ప్రైవేటు పాఠశాలలకు జంప్ కావడం మొదలుపెట్టారు. దీనికి కారణం ఉపాధ్యాయులే అంటూ రాజకీయ నాయకులు అందరూ కూడా మమ్మల్ని వీళ్ళతో చెప్పడం మొదలు పెట్టారు. అసలు ఏ రోజైనా మేము పాఠాలు చెప్తున్నామో లేక బోధ నేతర పనులైన బాత్రూం ఫోటోలు, వంటలు ఫోటోలు తీస్తూ కూర్చుంటున్నామో ఒక్కడైనా పాఠశాలకు వచ్చి చూశారా. వాళ్ల సోషల్ మీడియా గ్రూపుల్లో మమ్మల్ని కార్నర్ చేస్తూ పోస్టులు పెట్టడం మొదలుపెట్టారు. అదేవిధంగా ప్రజలకు మాకు కూడా ఒక కనిపించని అడ్డు గోడ నిర్మించి సామాన్య ప్రజల దృష్టిలో మమ్మల్ని చెడ్డవారిగా ప్రచారం చేయడం మొదలుపెట్టారు.గత ప్రభుత్వం అమలు చేసిన అమ్మఒడి తో సగం ప్రభుత్వ పాఠశాలను చంపేస్తే... ఒక కుటుంబంలో ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం వర్తిస్తుందని మీరు మీ సూపర్ సిక్స్ పథకాలలో చేర్చడం జరిగింది.కానీ ఆ పథకం విషయంలో ఒకసారి పునరాలోచించి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మాత్రమే ఆ విధంగా అమలు చేస్తామంటే చాలా బాగుంటుంది. చాలా రాష్ట్రాలలో కొన్ని రాయితీలు కానీ ఇటువంటి పథకాలు కానీ కేవలం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మాత్రమే అమలు చేస్తున్నాయి. ఇక మధ్యాహ్న భోజన పథకం అనేది ప్రభుత్వ పాఠశాల లకు ఒక గుండెకాయ లాంటిది. కేవలం మధ్యాహ్నం భోజనం పథకం కోసమే చాలామంది పేదల ప్రభుత్వ పాఠశాల లకు వస్తారు. గతంలో ప్రవేశపెట్టిన మేనకు ప్రభుత్వం ఇచ్చిన బియ్యానికి అసలు పొంతనలేదు. ప్రభుత్వం సరఫరా చేసే బియ్యంతో ఆ మెనూ ప్రకారం వంటకాలను ప్రసిద్ధ వంటగాళ్ళు కూడా వండి పెట్టలేరు. విద్యార్థులు రుచికరంగా తినే విధమైన మెనూ మార్చవలసిందిగా కోరుచున్నాను. ఇక చాలామందికి చిరాకు తెప్పించిన విషయం విద్యార్థులు ధరించే బెల్టుపై, తినే చిక్కిలపై, తాగే గ్లాసులపై, బ్యాగ్ లపై కూడా రాజకీయ నాయకుల బొమ్మలతో ప్రచారం చేసుకోవడం జరిగింది. మీరు మాత్రం అటువంటి వాటికి దూరంగా ఉండి వీలైతే ప్రభుత్వ చిహ్నాలతో అటువంటివి చేయండి. వాటిపై విద్యార్థులకు కూడా అవగాహన కలుగుతుంది. మీరు అధికారంలో ఉన్నప్పుడు ప్రవేశపెట్టిన అటెండెన్స్ బయోమెట్రిక్ విధానాన్ని కూడా తామే మొదలుపెట్టినట్టు ప్రచారం చేసుకోవడం ఉపాధ్యాయులకు మరి విడ్డూరంగా అనిపించింది. పరీక్ష విధానం అయితే మరీ దారుణం వాట్సాప్‌లో ప్రశ్నాపత్రాలు పంపండం..కారణం ఏమిటంటే ప్రశ్నాపత్రాల ముద్రణకు నిదులు లేవు అనడం....ఇక ట్యాబులు ఇచ్చాము, స్కూళ్లలో టీవీలు ఇచ్చాము, ఇక ఆంధ్రప్రదేశ్ స్కూలు అభివృద్ధి అయిపోయినట్టే అని ప్రచారం చేశారు. కానీ వాటి ద్వారా బోధించడానికి సరైన ప్రణాళిక కానీ క్వాలిటీ విధానం కూడా లేకుండా చేయడం వల్ల అవి నిరుపయోగంగా తయారయ్యాయి. ఇక పి.పి అయితే వారానికి ఒక జిల్లా తనిఖీలంటూ హడావిడి చేయడం మొదలుపెట్టారు. ఎక్కడికి వెళ్లినా అక్కడి క్షేత్రస్థాయిలో ఇబ్బందులను కానీ ఆర్థిక పరిస్థితులను గాని ఇవేమీ పట్టించుకోకుండా ఇష్టం వచ్చినట్టు అధికారులను, టీచర్లను ఇబ్బంది పెట్టడం మందలించడం, ఎవరికైనా ఆత్మగౌరవం అంటూ ఉంటుంది తిరగబడేలా చేసింది. మరి ముఖ్యంగా అసలు కేంద్ర ప్రభుత్వం పాఠశాల నిర్వహణకు ఇస్తున్న నిధులు గత రెండు సంవత్సరాల నుంచి పాఠశాల అకౌంట్లోకి చేరకుండా ఏమయ్యాయో వీటిపై కూడా ఒక దృష్టి పెట్టండి. కరెంట్ బిల్లులు కట్టడానికి కానీ రిపేర్లు చేయించడానికి కానీ పాఠశాల ఎకౌంట్లో రెండు సంవత్సరాల నుంచి ఒక్క రూపాయి కూడా లేదు. వేలకు వేలు కరెంట్ బిల్లులు బకాయిలు పెరిగిపోయాయి. పాఠశాలలకు మాలాంటి ప్రధానోపాధ్యాయులు అయితే ఎదురు పెట్టుబడి పెట్టలేక అప్పులు పాలవ్వడం కూడా జరిగింది. మాకైతే మాత్రం 2019 నుండి రావలసిన బకాయిలు ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం చెల్లించలేదు. మీ ప్రభుత్వ హయాంలో సరెండర్ లీవ్ లు కానీ ఏపీజీఎల్ఐ లోన్లు గాని అప్లై చేస్తే వారం రోజుల్లోగా మా అకౌంట్లో పడిపోయేవి. రెండు సంవత్సరాల కాలం అయినా సరే ఇప్పటికే సరెండర్ లేవు డబ్బులు మా అకౌంట్లోకి పడలేదు. దీనిపై కూడా ఒక నిర్ణయం తీసుకోమని మనవి. ప్రైవేటు పాఠశాలలో విద్యా విధానం ఒక క్రమ పద్ధతిలో ఉంటుంది. ఫలితాలు అందుకే బాగుంటాయి. కానీ ప్రభుత్వ పాఠశాలల్లో అసలు పాఠ్యపుస్తకాల క్వాలిటీ, వర్క్ బుక్స్ క్వాలిటీ బాగున్నా కరెక్ట్ గా వాటిని అమలు చేసే సమయానికి మరొక ప్రయోగం మొదలు పెడుతున్నారు. అసలు ఏది ఎక్కడ ఎప్పుడు అమలు చేయాలో కూడా అర్థం కాని పరిస్థితి ఉపాధ్యాయులది. అన్నిటికంటే ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే అసలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం ఏ పాఠశాలలో ఏ సిలబస్ అమలు జరుగుతుందో కూడా తెలియనంత గందరగోళంగా ఉంది. అదేవిధంగా అధికారంలోకి వచ్చిన వారం రోజులగా సిపిఎస్ రద్దు చేస్తానని హామీ ఇచ్చిన విషయాన్ని అమలు చేయమని ధర్నా చేస్తే కేసులు పెట్టి వేధించడం జరిగింది. అసలు ఆ సమయంలో పోలీసులు ఎఫ్ఐఆర్లో నమోదు చేసిన విషయాలు అయితే మరీ హాస్యాస్పదంగా ఉన్నాయి. దీనిపై సానుకూలంగా స్పందించి ఉపాధ్యాయులపై గత ప్రభుత్వం అక్రమంగా పెట్టిన కేసులను రద్దు చేయాలని అభ్యర్థిస్తున్నాను. గత ప్రభుత్వ హయాంలో మౌలిక వసతులు కొద్దిగా మెరుగుపరచారు. కాబట్టి మీ ప్రభుత్వ హయాంలో వాటి నిర్వహణను కొనసాగించేలా చూస్తూ విద్యా విధానంలో క్వాలిటీ కొరకు సరైన నిర్ణయాలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నాను. పాఠశాలలకు రావలసిన నిర్వహణ, గ్రాంట్లు సకాలంలో వచ్చేలా చేసి విద్యా విధానంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చి, ప్రస్తుత విద్యా విధానాన్ని ఒక గాడిలో పెడతారని ఆశిస్తున్నట్లు వెంకటేశ్వరరావు అనే పేరు గల ప్రభుత్వ ఉపాధ్యాయుడు లేఖ రాయడం చర్చనీయాంసంగా మారింది. అసలు ఇతను ప్రభుత్వ ఉపాధ్యాయుడా? లేక రాజకీయ విమర్శకుడా? అనే ఆరోపణలు వినవస్తున్నాయి. భవిష్యత్ లో ఇలాంటి ఉపాధ్యాయుల వల్ల ప్రభుత్వాలకు నష్టం వాటిల్లుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన పెంచుకోవాలి

**(మొదటి పేజీ తరువాయి)**వీటన్నిటిపై అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా జిల్లాలో గతంలో ఎక్కడైతే అన్నా క్యాంటీన్లు ఉన్నాయో వాటి పరిస్థితిపై ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక సిద్ధం చేయాలని, వంద రోజుల లోపల పనులు చేపట్టాలని సూచించారు. పాఠశాలలు తెరిచారు. అవసరమైన వారికి సర్టిఫికెట్లు జారీ చేయాల్సి ఉంటుంది. గ్రామ వార్డు సచివాలయాల ద్వారా అమలు చేస్తున్న సేవలను పెండింగ్ ఉంచకుండా పరిష్కరించాలని సూచించారు. అలాగే హౌస్ హోల్డ్ మ్యాపింగ్ అంశంలో ఇప్పటివరకు ఎన్ని మ్యాపింగ్ చేశారు, ఇంకనూ చేయాల్సినవి ఎన్ని, పెండింగ్ ఉండడానికి గల కారణాలు తదితరాలను పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఆధార్ సర్వీసులను పెంచాలన్నారు. జిల్లాలో అవసరమైన కుటుంబాలకు ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పనులను తప్పనిసరిగా కల్పించాలి. గత సంవ త్సరం ఇదే కాలంతో పోలిస్తే కె.వి పల్లి, పీలేరు, వాయల్పాడు, మదనపల్లి, నిమ్మనపల్లి, తంబళ్లపల్లి, గాలివీడు తదితర కొన్ని మండలాలలో ప్రగతి చాలా తక్కువగా ఉంది. అన్ని మండలాలలో ఎంపీడీవోలు ఉపాధి హామీ పనులు జరిగే ప్రాంతాలను తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో సందర్శించి లేబర్ బడ్జెట్ జనరేషన్ ను మెరుగుపరచాలని సూచించారు. ఉపాధి హామీలో ఉద్యానవన పనులకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి. దాదాపుగా 15, 20 రోజుల నుంచి వర్షం వస్తున్నందున ఇది సరైన సమయం. హార్టికల్చర్ ప్లాంటేషన్స్ కొరకు మండల స్థాయిలో తీర్మానాలు చేసి పనులకు సంబంధించి మంజూరు ఉత్తర్వులు పొందాలన్నారు.జిల్లాలో గ్రామీణ నీటి సరఫరా శాఖ ద్వారా జల్జీవన్ మిషన్ కింద గుర్తించిన అవసరమైన పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడినందున ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం జారీ చేసే మార్గదర్శకాల మేరకు ప్రజలకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం జరుగుతుందని... ఈ విషయాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ అంశాలలో పలు సూచనలు జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ సత్యనారాయణరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తాసిల్దార్లు ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

సూర్య వాస్తవం
Truth of News
http://www.suryavastavam.in



## రైతులను కడుపు కొడుతున్న దొంగ రాయులు

**గుంతకల్లు సూర్యా వాస్తవం:** నిరంతరం రైతులు కష్టాల్లో ఉన్న అందరూ మోసం చేస్తున్నట్లు పామిడి మండలంలో రైతుల మోటర్లు దొంగలించిన వ్యక్తులు దర్జాగా జల్సారాయలు తిరుగుతూ కొడుతున్నారు వివరాల్లోకి వెళ్తే పామిడి మండలంలో ఉన్నటువంటి కొంతమంది రైతులకు సంబంధించి. మోటర్లు పైపులు డ్రిప్పు పరికరాలు రాత్రి సమయంలో దొంగతనాలు చేసి పట్టపగ జల్సారాయలు తిరుగుతూ మెకానిక్ ల అవతారం ఎత్తి మెకానిజం కూడా సరిగ్గా రాకోకు ఉన్నటువంటి రైతులను మోటార్ కట్టేవారు ఒక పక్క మోసం చేస్తే దొంగతనాలు చేసేవారు మరోపక్క మోసం చేస్తున్నారు మండల పరిధిలోని ఎదురు గ్రామానికి చెందిన తార అనే రైతు దాదాపు 50 వేల రూపాయలు విలువచేసే ఎత్తుకెళ్లి ఇప్పటికే నెలరోజులైతున్న వారి ఆచూకీ లేదని రోజుకు వాపోయారు ఇప్పటికైనా దొంగతనాలు చేసే వారిపై గీత అధికారులు చర్యలు తీసుకుంటే అందరికీ బాగుంటుందని రైతులు తెలియజేశారు.

## గర్భవతులకు బాలింతలకు ఆరోగ్య పరీక్షలు

**లింగాల సూర్య వాస్తవం:**లింగాల పిహెసిల పరిధిలో నున్న పార్లపల్లి గ్రామంలో గర్భవతులకు , బాలింతలకు , శిశువులకు అందుతున్న ఆరోగ్య సేవలను పరిశీలించిన డాక్టర్లు వారికి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. జిల్లా పరిషత్ హైస్కూల్ నందు 30 మంది కిశోర బాలికలకు రక్తం లో హిమోగ్లోబిన్ స్థాయిని గుర్తించేందుకు రక్త పరీక్షలు చేయడంజరిగిందన్నారు.అలాగే అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి తల్లి- బిడ్డ సంరక్షణ కోసం అంగన్వాడీ కార్యకర్తల కు తగు సూచనలు వివరించారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా అధికారులు డిపిమ్ఓ డాక్టర్ శశి భూషణ రెడ్డి మరియున్ఓ రమేష్ రెడ్డి,డిపిహెన్ఓ అరుణ, డిపిఓ కుమార్ నారాయణ, పరిశీలించారు. అలాగేపార్లపల్లి విలేజ్ క్లినిక్ వద్ద డాక్టర్ల బృందం చెట్లు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో సి హె ఓ, కే,శివరామ్, పి హె న్, కే,కుసుమ కుమారి , సూపర్ వైజర్ హాసియాబేగం , మ్ ల్ హె పి,లు, ఏ న్ మ్ లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీటికుంటలా మారిన సిసి రోడ్డు



**ఖాజీపేట సూర్య వాస్తవం:** ఇదేదో చెరువు అనుకుంటే భ్రమలో పడినట్టే ఇది మండల కేంద్రమైన ఖాజీపేటలోని పుల్లూరు పంచాయతీ పరిధిలోని పుల్లూరు హరిజన వాడలో సిసి రోడ్ల పరిస్థితి వివరాల్లోకి వెళితే పుల్లూరు పంచాయతీ పరిధిలోని పుల్లూరు హరిజనవాడలో చిన్నపాటి వర్షం పడిన కూడా రహదారులు నీటి కుంటలుగా మారుతున్నాయని గ్రామ ప్రజలు వాపోతున్నారు గతంలో పలుమార్లు అధికారులకు చెప్పిన ఎవరు పట్టించుకోవడం లేదని ఎన్ని ప్రభుత్వాలు మారినా మా గ్రామం అభివృద్ధి చెందలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఎవరిని అడిగినా కూడా మన ప్రభుత్వం వస్తే మారుస్తామని ఒక పార్టీ వారేమో మన ప్రభుత్వం వస్తే మారుస్తామని ఇంకో పార్టీ వారు ఇలా చెప్పడమే కానీ చేసింది ఏమీ లేదని గ్రామంలోని ప్రజలు మండి పడుతున్నారు రహదారుల్లో ఈ విధంగా నీరు నిలబడితే దోమలు అధికంగా వృద్ధి చెందుతాయని ఆ దోమలు వృద్ధి చెందడం వలన మా పిల్లలకు మలేరియా టైఫాయిడ్ వంటి విష జ్వరాలు వచ్చే అవకాశం ఎంతైనా ఉందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కావున సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి గ్రామంలో డ్రైనేజి కాలువలు ఏర్పాటు చేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చేపట్టి మాకు న్యాయం చేస్తారని వారు కోరారు.

## శ్రీ చైతన్య అక్రమాలపై విచారణ జరపాలి..

### -ఆర్ఎస్యు జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ డిమాండ్

**కడప సూర్య వాస్తవం:** ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలపై సమగ్ర విచారణ జరపాలని అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ ఎస్ యు జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో కేవలం ఒక్క విద్యాసంస్థల ప్రారంభమైన శ్రీ చైతన్య విద్యాసంస్థ ఈరోజు అనంతపురం నగరంతో పాటు ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇష్టం వచ్చినట్టు ఏర్పాటు చేసుకొని గ్రౌండ్ గాని ఫైర్ గాని ఫిట్నెస్ బస్సు లు గాని లేకుండా ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి వీళ్ళకి వేల రూపాయలు డబ్బులు వసూలు చేసుకుంటూ ఎటువంటి సౌకర్యాలు లేకుండా నడుపుతున్నారనివా తెలిపారు. శ్రీ చైతన్య విద్యా సంస్థలపై విచారణ జరిపితే అక్కడ ఉన్నటువంటి అనేక అక్రమాలు బయటపడతాయని యాజమాన్యము రాజకీయ పలుకుబడితో తమను ఏమి చేయలేనన్న ఆలోచనతో ఇష్టం వచ్చినట్టు ఎటువంటి అనుమతులు లేకుండా బ్రాంచ్ ఏర్పాటు చేసుకుంటున్నారని వీటికి ప్రధాన కారణం వాళ్లు కోట్లు కోట్లు డబ్బు సంపాదనలో అటు విద్యాశాఖ అధికారులుకూఇటు రాజకీయ నాయకులకు డబ్బు చేరవేరుస్తున్నారని తెలిపారు. ఎన్ని సంస్థలు పెట్టుకున్న తమను ఎవరు ఏమి చేయలేరు అని ఆలోచనతో అనంతపురం నగరం వేదికగా రకరకాల కోర్సుల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను లక్షల కొద్ది ఫీజులు వసూలు, అధికారులు విచారణ చేస్తే అక్కడ జరుగుతున్న లేక బయటకు విషయాలు వస్తాయని తెలిపారు. అధికారులు తక్షణమే వ్యతిరేకంగా లక్షల కొద్ది ఫీజులు వసూలు చేస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలపై విచారణ జరపాలని. లేకుంటే జిల్లాలను చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు సత్యసాయి జిల్లా అధ్యక్షుడు చరణ్. ప్రమోద్. శ్యామ్. సాయి కృష్ణ చౌదరి పాల్గొన్నారు.




# ఉద్యోగాలు ఇచ్చి విధుల్లో చేర్చుకోవాలి

### -కంబైన్డ్ నోటిఫికేషన్ దరఖాస్తుదారులు ఆవేదన..



**కడప సూర్య వాస్తవం:** కడప పులివెందుల క్యాన్సర్, మెడికల్ తదితర ఆసుపత్రిలో కంబైన్డ్ నోటిఫికేషన్ ఇచ్చి సర్టిఫికెట్లు వెరిఫికేషన్ పూర్తి చేయడం, సెలెక్ట్ లిస్టు కూడా మార్చి5 తేదీ ఇచ్చారు. తమకు వెంటనే అపాయింట్మెంట్ ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని కంబైండ్ నోటిఫికేషన్స్ దరఖాస్తుదారులు కార్తీక్, జ్యోతి, కుమార్, హరి, నాగరాజు, రాజశేఖర్, అశోక్ తదితరులు పేర్కొన్నారు.ఈ సందర్బంగా మంగళవారం కడప నగరం రిమ్స్ గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ఎదుట ఆవేదన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 14, 2023లో వివిధ రకాల ఉద్యోగాల కొరకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని కడప, పులివెందుల క్యాన్సర్, మెంటల్ ఆసుపత్రిలో ఉద్యోగాల నియామకం కొరకు కమాండ్ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని, 208 పోస్టులు పారామెడికల్, అనస్తీసియా, రేడియాలజీ రకరకాల టెక్నికల్ కొరకు కంబైండ్ నోటిఫికేషన్ ఇచ్చి సెలెక్ట్ లిస్టు కూడా మార్చి 5వ తేదీన ఇవ్వడం జరిగిందని, అదేవిధంగా మార్చి 12వ తేదీన సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కూడా పూర్తి చేశారని, వెంటనే అదే రోజున అపాయింట్మెంట్ ఆర్డర్ కూడా ఇవ్వాల్సి ఉండగా ఇంతవరకు పోస్టింగ్ ఇవ్వలేదని అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అభ్యర్థులకు వెరిఫికేషన్ పూర్తి చేసిన కూడా ఆర్డర్ ఇవ్వలేదు, తమకు సరైన సమాధానం ఇవ్వటం లేదని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగుల పట్ల ఎవరికీ చిత్తశుద్ధి లేదని తమకు సరైన సమాధానం ఇవ్వటం లేదని పేర్కొన్నారు. తమకు ఉద్యోగాలు వచ్చినట్లుగా ధీమాతో ఉన్నామని వేరే ఉద్యోగ అవకాశాలు వచ్చినా వెళ్లకుండా, తమకు సర్టిఫికెట్లు వెరిఫికేషన్ కూడా పూర్తి చేసుకున్నామని వెంటనే అపాయింట్మెంట్ వస్తుందని ధీమాతో ఉన్నామన్నారు. అనంతరం రిమ్స్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ కుకంబైండ్ నోటిఫికేషన్ దారులు మెమరాండం ఇవ్వడం జరిగింది. అలాగే ప్రిన్సిపాల్ మేడం వారితో మాట్లాడుతూ మీరు ఏమి బయపడాలసి అవసరం లేదు మీ ఫైల్స్ అంతా రెడీగా ఉంది ప్రభుత్వం మారటం వలని మాకు హెడ్ ఆఫీస్ నుండి ఆర్డర్ వచ్చేంత వరకు వేసి ఉన్నాము. వెంటనే ఆర్డర్ వస్తుంది. మీకందరికి అపాయింట్మెంట్ వస్తుందన్నారు. మీకందరి ఉద్యోగాలు వస్తాయిని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కంబైండ్ నోటిఫికేషన్ వారు పాల్గొన్నారు.

## తాత్కాలిక పూడికతీత పనులు నిర్వహించిన కొత్తపల్లి సర్పంచ్



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** గత తెల్లవారుజామున మూడు గంటల నుండి కురిసిన భారీ వర్షానికి రోడ్లపై నీరు నిలవడంతో స్థానిక ప్రజలు, ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా పట్టించుకునే అధికారులు లేకపోగా, పలుమార్లు సమస్య వివరించినా అధికారులు స్పందించకపోవడంపై ప్రజలుఆగ్రహం వ్యక్తం చేస్తున్న తరుణంలో మంగళవారం మైదుకూరు రోడ్డు లోని హీరో హెూండా షోరూం ప్రాంతాలలో వర్షపునీరు నిలవడం చేత సమస్య తెలుసుకొని తాత్కాలికంగా పూడికలు తీయించిన కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్ర రెడ్డి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన ఇక్కడి ప్రజలు రోడ్లపై వర్షపు నీరు నిలవటం వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రానున్న రోజుల్లో ఇలాంటివి జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని, కొత్తపల్లి పంచాయతీనీ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళతానని, ఇక పై మురుగునీటి సమస్య లేకుండా జాగ్రత్తలు తీసుకుంటామని తెలియజేశారు. కార్యక్రమంలో 11వ వార్డు నాయకులు దుగ్గిరెడ్డి రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల దోపిడీని అరికట్టాలి



**పోరుమామిళ్ల సూర్య వాస్తవం:** ప్రైవేటు,కార్పొరేటు విద్యా సంస్థల దోపిడీలను అరికట్టాలి.విద్యార్థుల తల్లిదండ్రులు నిలువ దోపిడీ చేస్తున్న కార్పొరేట్ స్కూల్ లియాజమాన్యాలు పట్టించుకోని విద్యాశాఖ అధికారులు. ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షులు వీరపోగు రవి. పోరుమామామిళ్ల మండలంలోని ప్రైవేటు, కార్పొరేటు విద్యా సంస్థలు విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడీలకు పాల్పడుతున్నాయని. విద్యా హక్కు చట్టాన్ని లెక్కచేయకుండా నడుస్తున్నాయని అయిన విద్యా శాఖ అధికారులు నిద్ర మత్తులో వున్నారని ఎస్ ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వీరపోగు రవి తెలిపారు. పోరుమామిళ్లలో విలేఖరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరుమామిళ్ల మండలంలో ప్రైవేటు,కార్పొరేటు విద్య సంస్థలు .విద్యా హక్కు చట్టానికి భిన్నంగా వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను నిలువుదోపిడీ లకు పాల్పడుతున్నారు అన్నారు.విద్యా హక్కు చట్టానికి తూట్లు పొడుస్తున్నారు అని అన్నారు.బహిరంగంగా ప్రైవేటు, కార్పొరేటు విద్యా సంస్థలు విచ్చలవిడి తనానికి పాల్పడుతున్న విద్యా శాఖా అధికారులు మొద్దు నిద్రలో వున్నారని అన్నారు. పోరుమామిళ్ల ఉన్నతివంటి ప్రైవేట్, కోర్పొరేట్ స్కూల్ కి గుర్తింపు లేకున్నా అడ్మిషన్లకు పాల్పడుతున్నారు అంటే విద్యా శాఖా వారికి ఎంత అనుకూలమో అర్థం అవుతున్నది అన్నారు.ఫీజులు నియంత్రణ చట్టం తేవాలని,అధిక ఫీజులు అరికట్టాలని విద్య హక్కు చట్టం పరిశ్రమలు చేయాలని నిబంధనలకు విరుద్ధంగా పాలపడుతున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై విద్యాశాఖలు చర్యలు తీసుకోవాలని లేకుంటే ఎస్.ఎఫ్ ఐ ఆధ్వర్యంలో భవిష్యత్తులో ఉద్యమ కార్యచరణ చేపడతామని తెలిపారు.

## పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి విజయోత్సవం సందర్భంగా ప్రజలకు అన్నదానం

**కడప సూర్య వాస్తవం:**ప్రజల సేవకుడు ప్రజలకు ఒక ధైర్యం ప్రజల మధ్య తిరిగే వ్యక్తి గొప్ప నాయకుడు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి అని నాకిపోవు ఆంజనేయులు (అంజి) అన్నారు, కమలాపురం నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి గెలుపొందిన సందర్భంగా అంకాలమ్మ గుడి దగ్గర గ్రామంలోని ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన నాగిపోవు ఆంజనేయులు (అంజి) ఈ సందర్భంగా ఆయన ఇచ్చిన వివరాల మేరకు అరాచక పాలన పోయి ప్రజల వ్యక్తి ప్రజలకు ఉపయోగపడే నాయకులు పరిపాలన పరిపాలించాలని అది కమలాపురం నియోజకవర్గం లో పుత్తా ఫ్యామిలీకె సాధ్య పడుతుందని ఆయన గెలుపు ప్రజల అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు, ఆయన గెలుపుసందర్భంగా గ్రామంలోని ప్రజలకు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది అన్నారు, రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో ప్రతి కుటుంబం అభివృద్ధి చెందుతుంది అన్నారు, మండల టిడిపి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జల్లాగళ్ళ హరికుమార్, ఆర్ సుధాకర్, ఆయన బంధుమిత్రులు పాల్గొని కార్యక్రమాన్ని ముందుకు సాగించారు, అనంతరం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డికి ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, ఆయన ద్వారా కమలాపురం నియోజకవర్గం లోని ప్రతి కుటుంబం అభివృద్ధి చెందిందన్నారు.



## ఎమ్మెల్యే వరదరాజులరెడ్డిని కలిసిన సివి సురేష్



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** ప్రొద్దుటూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఆరవ సారి గెలుపొందిన నంద్యాల వరదరాజులరెడ్డిని మంగళవారం కామనూ రులోని వారి స్వగృహము నందు కలసిన ప్రముఖ న్యాయవాది ఆర్యవైశ్య సంఘం సభ్యులు సి.వి.సురేష్ మరియు సి.వి.యస్.గ్రూప్ అధినేత సి.వి.సుబ్బారావు కన్స్యూమర్ ప్రోడక్ట్స్ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ సభ్యులు, ఆర్యవైశ్య వ్యాపారులు పెద్ద ఎత్తున విచ్చేసి అభినందనలు తెలిపి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైశ్య వ్యాపార సభ్యులు మీనా సత్యం, కట్టమూరి వెంకటేశ్వర్లు, సత్య ఐ టి సి , బాబు కట్టమూరి, తోటమ్ శెట్టి వాసు, సుంకు కిషోర్ , డొంతు శేషు, రత్నం శెట్టి, విజయ్, వెంకటేష్, సాయి మిట్ట, చేతన్ కోట,తులసికిషోర్,హరనాథ్, లడ్డు మార్కెట్, ఎన్.వి.సుబ్బయ్య, పల్లా సురేష్, సుంకు సుబ్రమణ్యం,బచ్చు సత్యం, వంశీ, స్వస్తిక్ ధర్మ, యూనిబిక్ సురేష్, కోతస్ సుదర్శన్, దరిస విజయ్, కార్తీక్ సురేష్, మహేష్, విప్రో సురేంద్ర, దరిస సుబ్బారావు , సుమన్, ప్రసాద్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## ఎమ్మెల్యేను కలిసిన అప్పనపల్లి గ్రామం టిడిపి నాయకులు



**ఖాజీపేట సూర్య వాస్తవం :** మైదుకూరు ఎమ్మెల్యేగా పుట్టా.సుధాకర్ యాదవ్ ఏలూరు ఎంపీ పుట్టా.మహేష్ యాదవ్ గా గెలుపొందిన సందర్భంగా మైదు కూరుమండలనాయకులు బీమయ్య కృష్ణ కిషోర్ యాదవ్ చేపట్టిన తిరుమల పాదయాత్ర సందర్భంగా ఖాజీపేట మండలం అప్పనపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఎన్. ఓబులేసు యాదవ్ ఎస్.కటేష్ యాదవ్ లుమర్యాదపూర్వకంగా కలిసి వారు ఆయనకు అభినందనలు తెలియజేశారు

## మంత్రి సత్యకుమార్ యాదవ్ కలిసిన పరిటాల సునీత, శ్రీరామ్

**అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం) :** రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ని ధర్మవరం పట్టణంలోని దుర్గమ్మ అమ్మవారి ఆలయంలో పరిటాల శ్రీరామ్ తోపాటు కలసి శుభాకాంక్షలు తెలియజేశారు పరిటాల సునీతమ్మ . వారితో కలిసి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు



## జీవితాలను మార్చేది విశ్వకర్మయోజన

**పోరుమామిళ్ళ సూర్యవాస్తవం:** పేదవాని జీవితాన్ని మార్చి బంగారు భవిష్యత్తు ను అందించేది ప్రధాన మంత్రి విశ్వ కర్మ యోజనపథకమని భారతీయ స్టేట్ బ్యాంక్ రాజంపేట రీజినల్ మేనేజర్ పి.మురళీ నాయక్ పేర్కొన్నారు.మంగళవారంపోరుమామిళ్ళ పట్టణంలోని రంగసముద్రం స్టేట్ బ్యాంక్ నందు ప్రధానమంత్రి విశ్వ కర్మ యోజనపథకం రుణం కొరకు లోను అప్లై చేసున్న లబ్ధిదారులకు,ఖాతాదారులకు అవగాహన సమావేశం నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదవాని భవిష్యత్ కు బంగారు బాటలు వేసేందుకు భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈపథకాన్నితీసుకొచ్చాం న్నారు.స్టేట్ బ్యాంక్ పరిధిలో దరకాస్తులుచేసుకు న్నవారికి లోన్లు మంజూరు చేసివారిఅభివృద్ధికికృషిచేస్తామన్నారు. లోన్లు తిరిగి సకాలంలోచెల్లిస్తే మరిన్ని లోన్లు ఇచ్చేందుకు స్టేట్ బ్యాంక్ ముందుంటుందన్నారు. ఈకార్యక్ర మంలో స్టేట్ బ్యాంక్ రాజంపేట చీఫ్ మేనేజర్ జాఫర్ మోహిద్దీన్, రంగస ముద్ర స్టేట్ బ్యాంక్ మేనేజర్ నరేంద్ర, పీల్డ్ ఆఫీసర్ పీరయ్య సిబ్బంది పాల్గొన్నారు.




## రేపు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**దువ్వూరు సూర్య వాస్తవం :** వాసవి క్లబ్ ఆధ్వర్యంలో రేపు రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లువాసవిక్లబ్‌సబ్యులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రేపుఅనగా గురువారము మండల కేంద్రమైన దువ్వూరులోని వాసవి కళ్యాణ మండపంనందు ఉదయము 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకురక్తదానశిబిరంఏర్పాటుచేయనున్నట్లుకమిటీసభ్యులుతెలిపారు ఎవరైనా రక్తదానంచేయువారువాసవి క్లబ్ సబ్యులు కలవాల్సినదిగా సభ్యులు తెలిపారు

## నేను బడికి పోతా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### సమావేశంలో మండల విద్యాశాఖ అధికారులు పి. నాగేశ్వరరావు

**బంగారుపాల్యం సూర్యవాస్తవం:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజక వర్గం బంగారుపాలెం మండలం లో మధ్యాహ్నం 2.00 గంటలకు మం డల పరిషత్ అభివృద్ధి కార్యాలయ సమావేశమందిరంలో మండలం లోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు వార్డ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్ కు పంచాయతీ కార్యదర్శు లకు నేను బడికి పోతా అనే కార్యక్రమం పై సమావేశము జరిగినది.ఈ కార్యాక్రమము జులై 15 వ తేదీ వరకు జరుగుతుంది.ప్రతి పాఠశాల అవాస ప్రాంతంలో పాఠశాల హెబిటేషన్ కమిటీ లో కన్వీనర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చైర్మన్ గా పాఠశాల కమిటీ చైర్మన్ వార్డ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్, వాలంటీర్ సభ్యులుగా ఉండి అవాస ప్రాంతంలో ని బడి బయటి పిల్లలను బడిలో నమోదు కావలసిన పిల్లలను డ్రాప్ ఔట్ లను గుర్తించి ప్రతి ఒక్కరినీ పాఠశాలలో నమోదు చేయించాలి.ఈ కార్యక్రమం అన్ని పాఠశాలల్లో విజయవంతంగా నిర్వహించాలని మండల విద్యా శాఖాధికారులు పి.నాగేశ్వరరావు, రమేష్ బాబు తెలియజేశారు. ఈ సమావేశమునకు ముఖ్య అతిధులుగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి శివ శంకర్, తహసీల్దార్ సుభద్రమ్మ, ప్రసంగిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని ప్రధానోపాధ్యాయులు,సి ఆర్ పి లు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు

## రైల్వే కోడూరు ఆర్టీసీ బస్టాండ్‌కు మహర్దశ

### టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి, అభివృద్ధికి మంత్రి మండిపల్లి సుముఖం



**రైల్వే కోడూరు (సూర్య వాస్తవం):** రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న సందర్భంలో తెలుగుదేశం పార్టీ రథసారథిగా బాధ్యతలు చేపట్టిన ఇంచార్జి కింగ్ మేకర్ ముక్కారూపానందరెడ్డి ఎట్టకేలకు మంగళవారం విజయవాడలోని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని స్థానిక ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ తో అభివృద్ధిపై ప్రత్యేక నిధులు కేటాయిం చాలని, అదేవిధంగా చాలా రోజులుగా ఆర్టీసీ బస్టాండ్ అదోగతిగా ఉన్న నేపథ్యంలో అభివృద్ధికి సహరిస్తానని మంత్రి చెప్పినట్లు ముక్కా రూపా నంద రెడ్డి తెలిపారు. రానున్న రోజుల్లో రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో సస్యశ్యామలం చేస్తానని నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలు తప్పక నెరవేరుస్తానని ముక్కా రూపానంద రెడ్డి విలేకరులకు తెలిపారు.

## టైలరింగ్ వృత్తిలో మహిళలు రాణించాలి



**రైల్వే కోడూరు (సూర్య వాస్తవం) :** సమాజంలోని మహిళలు టైలరింగ్ శిక్షణ ద్వారా అభివృద్ధిలోకి రాణించవచ్చని గ్లోబల్ సర్వీస్ నిర్వహకుడు ప్రార్ధసారథి తెలిపారు.పట్టణంలో మంగళవారం గ్లోబల్ ట్రస్ట్ ద్వారా మహిళలకు ప్రత్యేక శిక్షణసమావేశాన్నినిర్వహించారు. అదేవిధంగా వృత్తిలో అధునాతన నైపుణ్యత మెలకువలు నేర్పించేందుకు సిద్ధంగా ఉన్నామని ఇప్పటికే వందలాదిమంది మహిళలకు టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి, వారి అభ్యున్నతికి కృషి చేశామని ప్రార్ధసారధి తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోఆర్డినేటర్ భావన,ట్రైనర్‌పాలింకోటపద్మావతితోపాటుమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్ నసీం భాను పదవీ విరమణ వీడ్కోలు సభ

**పత్తికొండ ( సూర్య వాస్తవం) :** 34 సంవత్సరాలుగా స్కూల్ అసిస్టెంట్ బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయ వృత్తిలో సేవలందించిన ఎస్ నసీం భాను మంగళవారంనాడురిటైర్మెంట్‌పురస్కరించుకొనితోటిఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ మండల ఎంఈఓ రమేష్, జడ్పీహెచ్ హై స్కూల్ హెడ్మాస్టర్ భ్రమరాంబ , ఎద్దులదొడ్డి హెడ్మాస్టర్‌ఎంజాకీర్ హుస్సేన్ రిటైర్డ్ హెడ్మాస్టర్లు గాజుల లక్ష్మీనారాయణ, ఎం సాయుధ బేగం , సీనియర్ అసిస్టెంట్ సుశీల మేడం, జెడ్ పి హెచ్ గర్ల్స్ హై స్కూల్ స్టాప్ తదితరులు పాల్గొని ఆమె చేసినటువంటి ఎనలేని సేవలను పొగుడుతూ కొనియాడారు. ఉపాధ్యాయ రంగంలో ఇలాంటి వారు ఉండడం వల్ల ఆ వృత్తికి వన్నెతెచ్చే విధంగా ఆమె పని చేశారని వారు తెలియజేశారు



## కాంగ్రెస్ నేతలతో పలువురు భేటీ



**వేంపల్లి ప్రతినిధి సూర్య వాస్తవం :** హైదరాబాదులోని కాంగ్రెస్ నేతలతో పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి మరియు అనంతపురం డిసిసి అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి తదితరులు మర్యాదపూర్వం కలవడం జరిగింది. వివరాల్లోకి వెళితే హైదరాబాదుప్రగతి భవన్‌లోమంగళవారంతెలంగాణఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ని,ఏపీసీసీ మాజీ అధ్యక్షులు డాక్టర్.సాకే. శైలజానాథ్ ని కలిసిన అనంతపురం డిసిసి అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి ,పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి రాష్ట్ర ఉపాధ్యక్షులు మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి,తదితరులు కలిసి కాంగ్రెస్ పార్టీ పరంగా పలు రాజకీయ అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పులివెందులలో పూటకు ఒక దొంగతనం



**పులివెందుల అర్బన్ సూర్యవాస్తవం :** పులివెందులలో పూట పూటకు దొంగతనాలు జరుగుతుండడంతో పులివెందుల ప్రాంతవాసులు భయాందోళనకు గురికావడం జరుగుతోందని వాపోతున్నారు. వివరాలకు వెళితే పులివెందులలోవరుసగా దొంగతనాలు, బైక్ చోరీలు పూటకొకటి, రోజుకొకటి జరుగుతూనేఉన్నాయితాజాగాసోమవారంఅర్ధరాత్రిబిఎస్ఎన్ఎల్ సమీపం లోనిపలుదుకాణాలలోదొంగలుపడిఉండేదంతాదోచుకెళ్లారుచివరకు టీదుకాణం,చికెన్‌దుకాణాలు కూడా వదలలేదు ఎటు పోతుంది పులివెందుల ఇంత జరుగుతున్న అధికారుల నిర్లక్ష్యం ఎందుకు? పులివెందుల పోలీస్ స్టేషన్‌కు సీఐ,ఎస్ఐలుకరువయ్యారా?భయభ్రాంతుల్లోపులివెందుల ప్రజలు వాపోవడం జరుగుతుంది.ఏది ఏమైనాప్పటికీ పోలీసులు వీటిపై దృష్టి పెట్టి దొంగతనాలు జరగకుండాఅరికట్టేందుకుచర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు వాపోతున్నారు.

## వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు ఘన స్వాగతం

**అనంతపురం క్రైం (సూర్యవాస్తవం) :** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌కి ఘన స్వాగతం పలికరు అనంతపురం అర్బన్ టిడిపి నాయకులు.నగరంలోనీ ప్రధాన వీధుల తెలుగుదేశం పార్టీ జెండాలతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో టీడీపీ ముస్లిమ్ మైనారిటీ ఐ .ఎమ్. ఎమ్ మహబూబ్ బాషా , జాకీర్, శ్రీధర్, ముక్తియార్ టీడీపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఇసుక కుంభకోణం పై విచారణ జరిపించాలి

### రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్ రెడ్డి



**కడప సూర్య వాస్తవం :** కడప రెవెన్యూ డివిజన్ వల్లూరు మండలం ఆదినిమ్మాయిపల్లి గ్రామం వద్ద ఆనకట్టకు ముందు ఇసుక మాఫియా అక్రమంగా 600 కోట్ల విలువ చేసే ఇసుకను ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక మాఫియా దొంగతనం చేసిందని మంగళవారం కడప ఆర్డీఓకు రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్ రెడ్డి మాట్లాడుతూ 2019 నుండి 2024 వరకు ఐదు సంవత్సరాల పాటు ఇలాంటి అనుమతులు తీసుకోకుండా వేలాది టిప్పర్లతో ఆధునిమయపల్లి ఆనకట్ట వద్ద ఇసుకను దొంగలించారని ఆ దొంగలను పట్టుకొని వాటిపై విచారణ జరిపించి న్యాయం జరిగేలా చూడాలని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ఆర్డీవోకు వినతిపత్రం అందించడం జరిగిందని, దీనిపై ఆర్డిఓ వెంటనే స్పందించి ఈ కుంభకోణంపై ముగ్గురు అధికారులతో కమిటీ ఏర్పాటు చేసి విచారణ జరిపిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. దొంగ చాటుగా అక్రమంగా తోలుకుంటున్న ఇసుక టిప్పర్ల కింద పడి ఆదినిమ్మాయ పల్లె గ్రామపంచాయతీలోని కొత్త గాలి వారి పల్లెకు చెందిన ఒక అమ్మాయి టిప్పర్ దూసుకెళ్లడంతో ఆ అమ్మాయి కాలు పోగొట్టు కోవాల్సిన పరిస్థితి వచ్చిందని కొందరి లాభాల కోసం ఈ అమ్మాయి పెళ్లి కావాల్సిందేనా అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకని సంబంధిత అధికారులు వెంటనే ఇసుక మాఫియా పైన న్యాయవిచారణ జరిపించి అక్రమ ఇసుక తరలించిన వారిపై కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వీటి పై సమగ్ర విచారణ జరిపిస్తారని ఆర్డీవోకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వెంటనే స్పందించిన కడవ ఆర్డీవో న్యాయ విచారణ కోసం ముగ్గురు అధికారులతో కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ఇచ్చిన వినతిపత్రంపై విచారణ జరుపుటకు ముగ్గురు అధికారులతో కమిటీలు ఏర్పాటు చేసి ఆదినిమ్మాయపల్లె వద్ద జరిగిన అక్రమ ఇసుక తరలింపు పై చర్యలు తీసుకుంటామని ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నాయకులు మక్బూల్ బాషా సుబ్బరాయుడు లక్ష్మీదేవి రాయలసీమ ట్రేడ్ యూనియన్ నాయకులు సిద్ధరామయ్య, ఖాసిం, గంగన్న, అజయ్, రైతు సంఘం నాయకులు మునిరెడ్డి, ఓబులేసు రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన బిజెపి నాయకురాలు లక్ష్మీదేవి

### యాదవ సంఘం అధ్యక్షుడు ప్రతాప్

**పామిడి సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ మంత్రి భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యదర్శి సత్య కుమార్ యాదవ్ ని మంగళవారం బిజెపి మండల అధ్యక్షురాలు లక్ష్మీదేవి యాదవ్ సంగం పామిడి మండల అధ్యక్షుడు ప్రతాప్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం వారు మాట్లాడుతూ అతి తక్కువ సమయంలోనే బిజెపి టికెట్ దక్కించుకొని రాష్ట్ర చరిత్రలో ఎవరు ఊహించని విధంగా ఆరోగ్య శాఖ మంత్రి పదవి బాధ్యతలు తీసుకున్నందుకు మాకు చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు యాదవ సంఘం మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు





## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

### మున్సిపల్ కమిషనర్‌ను టిడిపి వీరభద్రారెడ్డి

**పులివెందుల రూరల్ సూర్య వాస్తవం :** పులివెందల మున్సిపాలిటీ కమిషనర్ రమణారెడ్డిని శుక్రవారం టిడిపి నాయకులు వీరభద్ర రెడ్డి , మైనార్టీ నాయకుడు జాఫర్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. కొన్ని సమస్యలు ఆయన దృష్టికి తీసుకపోవడం జరిగింది. పేద ప్రజలు రూముల్లో ఉన్న వాళ్లకు గత ప్రభుత్వం 15% ఇంటి పన్నులు పెంచిన విషయం మరి ఈ కౌన్సిలర్లకు తెలియదా, అదేవిధంగా కొన్ని రోడ్లు గాని తాగడానికి నీళ్లు గాని దాని గురించి మున్సిపల్ కౌన్సిల్ సభలలో చర్చించరు, ప్రభుత్వం మారిందని బాధగా ఉందని చెప్పుకోవడానికి మాత్రమే మున్సిపల్ ఆఫీస్‌లో మీటింగ్ పెట్టుకుని చెప్పుకోవడం జరుగుతోంది,అది వదిలేస్తే ఇక ఇప్పుడున్న కమిషనర్ మీద మాకు నమ్మకం ఉందని, గతంలో ఉన్నటువంటి కమిషనర్ నరసింహారెడ్డి ప్రజల గోడు పట్టదు ఆయన ఎప్పుడూ ముగ్గురు నాయకులు కనుసైకిల్లో పనిచేసే వారిని , అందుకే పులివెందుల పనులన్నీ అలాగే ఉన్నాయి, ఇప్పుడున్న ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం కాబట్టి విధులు నిర్వహిస్తున్నటువంటి కమిషనర్ ని గడచిన అయిదు ఏళ్లకు తర్వాత మేము మున్సిపల్ కార్యాలయంలోకి వచ్చి కలవడం జరిగిందని, ప్రజలకు ఏదైనా చేయగల ము అని నమ్మకంతో ఆయనను కలిసి మున్సి పాలిటీ సమస్యలు కొన్ని ఆయన దృష్టి తీసుకొని వెళ్లగా సానుకూలంగా స్పందించి కొద్ది వ్యవధి కాలంలోనే సమస్యలు పూర్తి చేస్తామని హామీఇచ్చారు. పులివెందుల నుండి ప్రజలు కూడా ఏ సమస్య ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు దృష్టికి తీసుకొస్తే ఖచ్చితంగా పరిశీలించడానికి న్యాయమైన కోరిక చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామని, పులి వెందుల మున్సిపాలిటీలో గత కమిషనర్ ఉన్నవాళ్లు జగనన్న గృహ నిర్మాణానికి 35000 ,25000 కట్టించిన దానికి కూడా జవాబు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని , ఎక్స్ జిల్లా కార్యదర్శి వీరభద్ర రెడ్డి మైనారిటీ నాయకుడు జాఫర్ లు తెలిపారు.

# పట్టుకొండలో వినాయక ఘాట్ ఏర్పాటు చేయాలి

### వినాయక చవితి ఉత్సవాలు 5 రోజులకి పెంచాలి – పత్తికొండ గణేష్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ఆర్డీవోకి వినతి పత్రం అందజేత



**అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం) :** పత్తికొండ పట్టణం హెూసూరు బైపాస్ హంద్రీనీవా కాలవలో వినాయక ఘాట్ ఏర్పాటు చేయాలనీ అలాగే వినాయక ఊరేగింపు ప్రతి సంవత్సరం మూడురోజులకు జరిగే ఊరేగింపు ఈ సంవత్సరం నుంచి ఐదు రోజులకు పర్మిషన్ ఇవ్వాలని కోరరు. మంగళవారం నాడు పత్తికొండలోని గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఆర్డీవోకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ సమితి సభ్యులు మాట్లాడుతూ పత్తికొండ పట్టణంలో వినాయక నిమజ్జనం సందర్భంగా నిమజ్జన స్థలంలో ఘాట్ ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. అలాగే కొన్ని సంవత్సరాల నుండి పత్తికొండ పట్టణంలోవినాయకవిగ్రహాలను ఏర్పాటు చేసుకుని వినాయకపండుగను వైభవంగా నిర్వహిస్తున్నామని అయితే వినాయక విగ్రహాలను ఊరేగింపు అనంతరం పట్టణ సమీపంలో హంద్రీనీవా కాలువలో నిమజ్జనం చేస్తూ వస్తున్నామని అయితే హంద్రీనీవా కాలువలో నిమజ్జన సమయంలో ఎటువంటి ఘాట్ లేకపోవడంతో వినాయక విగ్రహాల నిమజ్జనంలో ఇబ్బందులు తలెత్తుతున్నా యన్నారు. కొన్ని సందర్భాలలో భారీ విగ్రహాలు విరిగిపోయి ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రస్తుతం హంద్రీనీవా కాలువలో ఎటువంటి నీరు లేనందున అధికారులు తక్షణమే స్పందించి పట్టణ సమీపంలో హెరీసూరు బైపాస్ రహదారిలో ఉన్న హంద్రీనీవా కాలువదగ్గర వినాయక ఘాట్ ఏర్పాటు చేయాలని వినాయక విగ్రహాల నిమిజ్జనంలో ఎటువంట



ఇబ్బందులులేకుండాచర్యలు తీసుకో వాలని గణేష్ ఉత్సవ సమితి సభ్యులు కోరారు . ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ కండ ప్రముఖ వీర్రాజు బీజేవైఎం మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కరణం నరేష్ బిజెపి పత్తికొండ అసెంబ్లీ కో కన్వీనర్ గోవర్ధన్ నాయుడు ఓబీసీ మర్చ జిల్లా కార్యదర్శి బ్రహ్మయ్య, రామాంజ నేయులు,వివిధ వినాయక మండపాల కార్యదర్శులు చిన్న లింగమయ్య, బిటీ పవన్, ఆచారి, నవీన్, సుధాకర్, మురళి, తదితరులు పాల్గొన్నారు

# వివిధ ప్రాజెక్టుల భూసేకరణపై ప్రత్యేక దృష్టి సారించాలి



**అనంతపురం సూర్య వాస్తవం:** జిల్లాలో వివిధ ప్రాజెక్టుల భూసేకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జాతీయ, రాష్ట్ర రహదారులు, ఏపీఐఐసీ, సోలార్ ప్రాజెక్టులు, పవర్ గ్రిడ్, ఎంఐజి లేఅవుట్స్, రైల్వే, సాంఘిక సంక్షేమ శాఖ భవనాలకు భూసేకరణ మరియు కేటాయింపు ప్రక్రియపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆయా ప్రాజెక్టులకు ప్రాధాన్యతగా భూ సేకరణ చేపట్టాలన్నారు. ప్రతి ప్రాజెక్టులలో భూసేకరణ మరియు భూ కేటాయింపు, వాటిలో నిర్వహించే పనుల్లో ప్రతి వారం పురోగతి చూపించాలని ఆదేశించారు. ఈ విషయమై ప్రతివారం సమీక్ష నిర్వహించడం జరుగుతుందని, భూసేకరణ మరియు భూ కేటాయింపు, పనుల్లో పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.క్షేత్రస్థాయిలోరోజువారిగా పనుల పురోగతిపై ఆయా శాఖల అధికారులు సమీక్ష నిర్వహించాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, ఆర్డీవోలు జి.వెంకటేష్, రాణి సుష్మిత, ఎన్హెచ్ఏఐ పీడీ తరుణ్ కుమార్, ఏపీఐఐసీ జెడ్ఎం సోనీ, సంబంధిత శాఖల అధికారులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్**

– జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా వచ్చే సమస్యలను త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహణపై ఆయా శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) ద్వారా వచ్చే సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా త్వరితగతిన పరిష్కరించేందుకు ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలన్నారు. ఆయా శాఖల అధికారులు అంతా ఫైల్స్ ను ఈ ఆఫీస్ ద్వారానే పంపించాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఆర్ఓ రామకృష్ణారెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి పయ్యావుల కేశవ్‌కు ఘన స్వాగతం

**అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం) :** ఉరవకొండ మండలం, కౌకుంట్ల గ్రామంలోని మంత్రి నివాసంలో మంగళవారం నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ కు మాజీ మంత్రివర్యులు మరియు రాప్తాడు శాసనసభ్యులు పరిటాల సునీతమ్మ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పదవి రావడం పట్ల అభినందనలు తెలియజేశారు.



## రేపటి ఉజ్వల భవిష్యత్తు కోసం చిన్నారులను బడికి పంపించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం) :** రేపటి దేశ చిన్నారుల ఉజ్వల భవిష్యత్తు కోసం చిన్నారులను బడికి పంపించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో బడి బయట ఉన్న పిల్లలందరూ బడిలో చేరాలనే నినాదంతో ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం – 2009కి సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేపటి దేశ చిన్నారుల ఉజ్వల భవిష్యత్తు కోసం మన చిన్నారులను ఈ రోజు నుండే బడికి పంపుదాం, మన అమ్మాయిలను చదువుకోనిద్దాం, జీవితంలో ఎదగనిద్దామని సూచించారు. ప్రతి చిన్నారిని బడికి పంపించడంలో జిల్లా యంత్రాంగానికి తల్లిదండ్రులు సహకరించాలన్నారు. ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం – 2009 సంబంధించి ఆరు సంవత్సరాల నుండి 14 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్యను అందించాలన్నారు.ఈ మేరకు ఆయన వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. బాల్య వివాహాలు జరిగే సమయంలో వివాహం జరగనీయకుండా అడ్డుకోవాలన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న చైల్డ్ లేబర్ రెస్క్యూ డ్రైవ్ లో బాల కార్మికులుగా గుర్తించిన పిల్లలను తిరిగి స్కూల్లో చేర్పించాలని ఆదేశించారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఆర్ఓ రామకృష్ణారెడ్డి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.ఎన్ శ్రీదేవి, బాలల పరిరక్షణ సమితి అధికారి మంజునాథ్, ప్రొటెక్షన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ (1098) కృష్ణమాచారి, డిసిపియు సిబ్బంది వెంకట్ కుమార్, డిఇఓ.నాగరాజు,జిల్లాఅధికారులు,కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు


## వికలాంగులకు కమిటీ హాలు ఏర్పాటు చేయాలి



**ఖాజీపేట సూర్య వాస్తవం:** వికలాంగుల సమావేశాలు నిర్వహించుకొనుటకు బద్వేలు పట్టణంలో వారికి కమిటీ హాలు, మరియు ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేసి వారిని ఆదుకోవాలని ఇళ్ల స్థలాల సాధన సమితి కార్యదర్శి షేక్ కదిరుల్ల భాష కోరారు. మంగళవారం నాడు పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇల్లు లేని వికలాంగులు పట్టణంలో 1100 మంది నిరుపేదలు ఉన్నారని, వారిని ఆదుకోవడంలో గతంలోని ప్రభుత్వాలువిఫలంచెందాయని,ప్రస్తుతటిడిపిప్రభుత్వం అయినా వికలాంగులపై దయవుంచి వారికి మూడు సెంట్లు ఇంటి స్థలంతో పాటు పక్కా బిల్డింగులు నిర్మించి కాలనీ ఏర్పాటు చేయాలని ఆయన కోరాడు. కాలనీ ఏర్పాటుచేయాలనిఅధికారుల చుట్టూ తిరిగి వేసారి మున్సిపల్ ఆఫీస్ వెనకాల గుడిసెలువేస్తే,అధికారులుదౌర్జన్యంగా తొలగించి మాకు అన్యాయం చేశారని, ఇప్పటి ప్రభుత్వ అయినా మా మొరను ఆలకించి వికలాంగుల కాలనీ ఏర్పాటుచేయాలనిఆయనఅన్నారు.కార్యక్రమంలోవికలాంగుల గౌరవాధ్యక్షుడు వెంకటరమణ, వికలాంగుల నాయకులు చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భవానీ శంకర స్వామిని దర్శించుకున్న ముక్కా వరలక్ష్మి

**రైల్వే కోడూరు/చిట్వేల్ (సూర్యవాస్తవం):** రైల్వే నియోజకవర్గం చిట్వేలి మండలం నక్కలపల్లి గ్రామంలో సోమవారం శ్రీ భవాని శంకర స్వామి కళ్యాణ మహోత్సవంలో రైల్వే కోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి పాల్గొని స్వామివారికి ప్రత్యేకపూజలనునిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వరలక్ష్మికి స్వామివారితీర్థప్రసాదాలనుఅందజేశారు. ఈ కార్యక్రమంలో నక్కలపల్లి గ్రామ ప్రజలుతెలుగు దేశం పార్టీ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## కాశినాయన గుడి వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతి



**సిద్దవటం సూర్య వాస్తవం :** సిద్దవటం మండలంలోని కడప– చెన్నై జాతీయ రహదారి పెద్దపల్లి గ్రామపంచాయతీశివునిపల్లి సమీపంలోని కాశినాయన గుడి వద్ద మంగళవారం గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు స్థానికులు పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ రెడ్డి కి సమాచారం ఇచ్చారు. పంచాయతీ కార్యదర్శి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన విషయాన్ని స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు విచారిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి తెలిపారు.


పులివెందుల, వైజాగ్, అనంతపురం, హిందూపురం పట్టణాల్లో నిర్మిస్తున్న ఏపి హౌసింగ్ గృహాలకు,
మా బ్రిక్స్ సరఫరా చేశాము. మరియు పులివెందుల మెడికల్ కళాశాల భవనాల నిర్మాణానికి మా బ్రిక్స్(ఆర్‌బిఐ) ను
సరఫరా చేశాము. గన్నవరం, రేణిగుంట ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్టు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి, మరియు
కడప ఎయిర్‌పోర్టు పార్కింగ్ టైల్స్‌కు సరఫరా చేశామని తెలుపుటకు సంతోషిస్తున్నాము. కాంక్రీట్ బ్రిక్స్
53 గ్రేడ్ ఓపిసి సిమెంట్‌తో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
అధునాత సాంకేతిక పరిజ్ఞాంతో కూడిన మిషనరీతో మా వద్ద రోజుకు 50 వేల నుండి లక్ష బ్రిక్స్
పటిష్టమైన (3x4x9)-(6x8x12)-(6x8x16) (4x8x12)-(4x8x16) ఇంటర్ లాకింగ్ బ్రిక్స్, పార్కింగ్ టైల్స్,
పెవర్ బ్లాక్స్, కాంపౌండ్ వాల్ ప్లేట్స్, పోల్స్ తయారు చేసి మీరు కోరిన ప్రదేశానికి సప్లై చేయబడును.
Interlocking Pavers
ట్రాన్స్‌పోర్టు, లోడింగ్ అన్ లోడింగ్ సౌకర్యం కలదు. ఇంకా నిర్మాణ పనులకు కావలసిన మెటీరియల్
సెంటరింగ్, బార్బెండింగ్, స్టీల్ వర్క్ మరియు మ్యాన్ పవర్ సప్లై సౌకర్యము కలదు.
బ్రిక్స్ కావాల్సిన వారు
ఈ క్రింది నెంబర్లకు సంప్రదించండి.
సెల్ : 7672042522, 8500425222,
8500425111 .
ఇట్లు మీ....
RBI
BRICKS
RELIABLE BRICK INDUSTRIES
మొగల్ ఇర్షాద్ బేగ్
కదిరి
సెల్ : 76720 42522, 85004 25222,
85004 25111